స్కెచ్

# మారని రూపాయి

వల్లూరి కృష్ణారావు

కామాక్షమ్మ అదృష్టవంతురాలంటారు అంతా.

కామాక్షమ్మ కూడా తాను నిజంగా పెట్టి పుట్టిందనే అనుకుంటుంది. కామాక్షమ్మ అందం గూర్చి ముచ్చటించవలసిన అవసరం మనకు లేదు. కారణం? దానితో మనకేమీ సంబంధముండదు గనక. పైగా కామాక్షమ్మ అందం కావలసిన కామేశ్వర్రావు కామాక్షమ్మ అంద వికారంగా ఉంటుందని ఎవరిదగ్గరా, ఏవేళా అనలేదు. అనుకొని ఉండదుకూడా! కారణం ఏమంటే కామాక్షమ్మను భార్యను భర్త ప్రేమించేలానే ప్రేమిస్తాడు. ఇంకా ఒక చిన్నం ఎత్తు మొగ్గుగానే తూగుతుందేమో కూడాను తన ప్రేమను తూనికకు పెట్టడం జరుగుతే!

కామాక్షమ్మ నిజంగా బంగారు బొమ్మే. కామాక్షమ్మ అడుగుపెట్టిన చోటల్లా కలకలలాడింది ఇటు పుట్టినింట అటు మెట్టినింట! ఇలాంటి మాటే అన్నారు అక్కడక్కడ. కామాక్షమ్మ తల్లి సుభద్రమ్మ ఈమాటే పదిమంది ముత్తయిదువులతోనూ అంది. కామేశ్వర్రావు వినేలాకూడా అంది అప్పుడప్పుడు. కామేశ్వర్రావు కూడా అలాగే అనుకున్నాడు. అలా తాను అనుకోవడానికి ఒకటి రెండు కారణాలు తనకు రుజువుగా నిల్చాయి!

పుట్టింటివారు కామాక్షమ్మ పుట్టడంతోటే, ఇంతో అంతో వెనక వెయ్యడం మొదలెట్టి పదిమందిలోనూ 'ఔను' అనిపించుకున్న వారిలో ఒకరయ్యారు ఇప్పుడు. నల్లపై నెంబరు చీరకట్టిన సుభద్రమ్మ పెట్టుబళ్ళకు తప్ప అలాంటి చీరలు కొనలేదు ఇంతవరకు కామాక్షమ్మ జ్ఞానం వచ్చిన నాటినుంచి. అంచేత కామాక్షమ్మ 'లక్ష్మి పరక' అనడానికి వారికి పెద్దకారణం కనపడింది. ఈ మాట కాస్తాకూడా తాంబూలాలు పుచ్చుకోవడానికి వచ్చిన వియ్యపురాలితో అప్పుడేఅంది. వియ్యపురాలు సుభద్రమ్మ మాట అప్పట్లో ఖాతరు చెయ్యకపోయినా నెమ్మదిమీద నమ్మింది. "నిజం" అందికూడా తన భర్తతో. కామాక్షమ్మ మామగారికి మొదట్లో కామాక్షమ్మమీద ఏ అభిప్రాయం లేకపోయినా, తన వ్యాజ్యం నెగ్గాక "నాకు ముందే తెల్సు. కళగలమొహం కనకనే నా కోడలిగా చేసుకున్నాను" అన్నాడు. కామేశ్వర్రావు ఆనందంతో పరవశుడయ్యాడు. వీళ్ళ మాటలన్నీ విన్నాక కామాక్షమ్మ అందంతో తనకు పనికూడా లేకపోయింది. లక్ష్మి తన భార్యఅయి కూర్చుందని భావించాడు. రెండేళ్ళుగా పరీక్ష తప్పిన కామేశ్వర్రావు, వివాహంకాగానే పరీక్షలో గెలుపొందడం, ఆపైన తనకు ఉద్యోగం (ఏదో ఒహాటి పోనిద్దురూ! ఏదని అడగడం దేనికి?) దొరకడం ఆమెమీదున్న అనురాగం ద్విగుణీకృతమైంది. ఇదంతా తన భార్య అదృష్టం అనుకున్నాడు.

ఇక కామాక్షమ్మ అందరూ ఇలా అంటూంటే తనకు తాను అదృష్టవంతురాలుగానూ, 'లక్ష్మి పరక'గాను నిర్ణయం చేసుకొంది. పుట్టింట మామిడి పిందెల నెక్లేసులా, మెట్టినింట తళతళలాడే రాళ్ళ నెక్లేసులా, భర్తదగ్గర రవ్వలు పొదిగిన బంగారు పతకంలా మెలగసాగింది. ఇదంతా తన అదృష్టం అని మురిసిపోయింది.

ప్రపంచంలోని అందం అంతా తనదే అయినట్లు మెలగసాగింది. భర్త అనురాగంతో తన్మయురాలైంది. కామాక్షమ్మకు ఐదో నెల రావడంతోటే సుభద్రమ్మ గిలగిల్లాడింది. సారెకావెళ్ళు సాగనంపింది. బనార్సు చీరె వియ్యపురాలికి, 'పిల్ల' కోరిన అద్దాలు పొదిగిన గులాబి జార్జెట్టు చీరె 'పిల్లదానికి' కొని తీసుకొని 'సారెకావెళ్ళు' అందించి వెనక్కు పయనమయింది 'ఓకలేని మనిషి' కామాక్షమ్మతో! సంతోషంతో ఉడికిపోతోంది సుభద్రమ్మ. ఇక కామాక్షమ్మ సరేసరి! వెన్నెలాఉంది తన జీవితం, కామేశ్వర్రావుకు తన ఆనందం, సంతోషం తెలియచేయడానికి మాటలకోసం వెతుకులాడింది.

కామేశ్వర్రావు ఉత్సాహంతో ఉబ్బొంగి పోతున్నాడు. ఎటుచూసినా సంక్రాంతిలా, దీపావళి దీపపుకాంతిలా మెరిసిపోతోంది.

కష్టం అంటే కని ఎరుగని కామాక్షమ్మ బండెక్కింది, కామేశ్వర్రావు స్టేషన్‌వైపు ముందే నడిచాడు. కామాక్షమ్మ అత్తమామాలు సాగనంపుతున్నారు. "ఉండండత్తయ్యా" అని నవ్వుతూ, అభిమానం ఒలకపోస్తూ, తెల్లటి పలువరుస కనపడేలా అంది కామాక్షమ్మ. తెరచిన నోరు మూయలేనంత ఇది పండింది ఆ అత్తగారు. వియ్యకులిద్దరూ ఖులాసా కబుర్లతో చాలాదూరం నడిచారు బండివెనకాల.

రైలువచ్చింది. "అమ్మాయిజాగ్రత్త" అంటూ బండి నెక్కించాడు కామాక్షమ్మ మామగారు. కామాక్షమ్మ అడుగువేస్తే భయపడేవారే అంతా! "పండులాంటి మనమణ్ణి ఇవ్వాలి నాకు" అన్నారు నవ్వుతూ మామగారు! కామాక్షమ్మ ఎంత సిగ్గు పడిందని! ఇంకా ఆయన "మనం అసలు తాతయ్యలవుతాము" అని కసుక్కుమని నవ్వారు. కామాక్షమ్మ తండ్రి నవ్వు ఉరకలు వేస్తూ పరుగులు తీసింది పర్వత ప్రాంతపు సెలయేటి దుడుకులా. ఆ రైలు పెట్టెలో తగని సిగ్గుపడింది కామాక్షమ్మ నోట గుడ్డ కుక్కింది. కామేశ్వర్రావు నిండుగా, ఘారంగా నవ్వుతూ చూసాడు తన అదృష్టరేఖను. కామాక్షమ్మ చూడలేక పోయింది. సుభద్రమ్మ పిల్లదాని మెడమీద నగలు సర్దింది.

రైలు కదిలింది. కామాక్షమ్మ మామగారు సెలవు తీసుకున్నారు వియ్యంకుడివద్ద. కామేశ్వర్రావుకు తన హృదయంమీద నడుస్తున్నట్టుంది రైలు. ఎంతో బాధ! ఏదో కామాక్షమ్మతో మాట్లాడాలనుకుంటాడు! మాట్లాడలేదు. అట్టే కిటికీ అంచు పట్టుకు నడుస్తున్నాడు. 'నర్సాపురం కోచీతో' పందెంవేసి నడిచి గెలవచ్చు మనం! కామాక్షమ్మ కూడా తన భర్తలాగే సతతమవుతోంది! కామాక్షమ్మే కష్టంమీద "వెళ్ళండి" అంది ఘారంగా.

"చిల్లర ఉందా?" అన్నాడు.

"ఫరవాలేదు." ఏదో బెంగ. చెప్పలేదు. ఏం మాట్లాడాలో తెలియదు. కామేశ్వర్రావు క్షణంలో తెల్లటి రూపాయిబిళ్ళ పైకితీశాడు కామాక్షమ్మకిచ్చాడు. వద్దనిగాని, ఇమ్మనిగాని అనని కామాక్షమ్మ తీసుకొంది. కామాక్షమ్మ కళ్లు చెమ్మగిలాయి. కామేశ్వర్రావు గొంతు పూడిపోయింది. "జాగ్రత్త" అన్నాడు. బుజ్జ ఊడింది. రైలు కనపడేదాకా చూసాడు కామేశ్వర్రావు.

పెట్టెలో రిబ్బన్లమ్మొచ్చాయి. గజం రిబ్బు నిమ్మంది కామాక్షమ్మ. రూపాయిబిళ్ళ ఇచ్చింది. అంతవరకూ తనచేతిలోనే ఉంది. "మారదమ్మ గారూ" అంటూ తిరిగి ఇచ్చాడు. తిరగేసి బోర్లించి తిప్పిచూసింది కామాక్షమ్మ. కామాక్షమ్మ తండ్రి గవ్వలు విదిలించినట్లు నవ్వుతూ, చిల్లర పైకితీస్తూ అన్నాడు "అల్లుడు పరాకించాడు కదే!" అని.

"ఏమే" అన్నట్లు చూసింది సుభద్రమ్మ పిల్లదాని వైపు.

"కాదు. ఆయన మంచిదనే ఇచ్చారు. కాని మారనిదైంది" అంది. కామాక్షమ్మకూడా నవ్వుతుంది. ఇంటికి వెళ్ళగానే ఉత్తరం రాసింది మారని రూపాయి విషయం.

కామాక్షమ్మ పండులాంటి కుర్రాణ్ణి కంది. సంతోషం వెల్లివిరిసింది ఇరువైపులా. ఆనందం పట్టలేనంతగా పరుగులెత్తాయి అందరి మనసులూ. కామేశ్వర్రావు కలలకు ఒకదారిలేదు.

ఐదునెలల పాపడు తనకు తాను చక్కిలిగింతలు పెట్టుకుంటూ అందరికీ పెడుతున్నాడు. తాతయ్యల బట్టలు తడిపి ఉరుములు, పిడుగులు తెస్తున్నాడు కజ్జవెధవ! కామాక్షమ్మ కాటుకకళ్ళు కిలకిలలాడాయి.

రెండేళ్లు గడిచాయి. చేష్టలుతప్ప పాపడికి మాటలులేవు. ఇరువైపులా వంశాలు వెనక్కుమళ్ళాయి. ఏకోశానా మూగాడు లేడు. ఇరువైపులా! "కొందరికి ఆలశ్యంగా వస్తాయని" సర్దుకున్నారు ఇంకో ఏడాదిదాకా! తర్వాత పాపడు మారాని రూపాయి అని నిర్ధారణయ్యాడు. కష్టం ఎరుగని కామాక్షమ్మ బావురుమంది. ఘోడు ఘోడున ఏడ్చింది. పదిమందికీచెప్పి బావురుమంది. ఎడతెగకుండా దేవుళ్ళకు మొక్కింది. తన 'అదృష్టరేఖ' ఇంత దారుణమైన పాపడి నిస్తుందనుకోలేదు కామేశ్వర్రావు. ★

పించింది. ఇల్లూ, ఆఫీసూ, చాకిరీ, ఈ మూడు మాటలు దెయ్యాలలాగా తనచుట్టూ తిరుగుతున్నట్టు వెంకటరావుకి తోచింది. ఈ మాటలు తన జీవితంచుట్టూ ఎన్నో వలయాలను గిఱున త్రిప్పుతున్నాయి. అన్నింటికంటె దగ్గరగావున్న వలయం క్షణక్షణానికి బిగుసుకొంటున్నది. ఒక రోజు తనని నొక్కి నులిమివేస్తుంది. వెంకటరావు బస్సు పై అంతస్థునుంచి నగరాన్ని కలయజూచినట్లు, తన జీవితాన్ని తరిచి చూచుకున్నాడు. అతనికి, తన జీవితం బట్టబయలై కనపడింది. మూడు మాటల్లో అతని జీవితం ఇమిడింది. ఇల్లూ... ఆఫీసు...చాకిరీ...ఇల్లూ...ఆఫీసూ... చాకిరీ...

వెంకటరావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. చెంపల మీదుగా కారి చొక్కాపైన పడ్డాయి. కన్నీళ్ళు ఎంతకీ ఆగలేదు. కళ్ళల్లో నీళ్ళు చెలమల్లో వూరినట్లు ఊరుతున్నాయి. నిముషం. రెండు. మూడు. నాలుగు. పది నిముషాలు గడిచాయి. తన చొక్కాతోనే వెంకటరావు తన కళ్ళు తుడ్చుకున్నాడు. తనని తానే ఓదార్చుకున్నాడు. అరుగుమీదినించి నెమ్మదిగా లేచాడు. రొటీన్‌కి అలవాటుపడ్డ కాళ్లు ఇంటివేపు దారితీసాయి. వెంకటరావుని ఇంటికి ఈడ్చాయి. ఇంట్లో భార్య క్షయతో మంచంలో మూలుగుతూనే వుంది. పిల్లలిద్దరూ మంచందగ్గర గచ్చకాయలు ఆడుకుంటున్నారు. భార్యకి మందులు తేలేని లేమి, ఒకనాటి సాయంత్రం వెంకటరావులో తుఫానురేపి మనిషిని ఒక ఊపు ఊపింది.

సాయంత్రానికల్లా, తుఫాను ఆగిపోయింది. మరుసటి రోజున తిరిగి వెంకటరావు ఇల్లూ, ఆఫీసూ, చాకిరీ, అనే రొటీన్‌లో లీనమైనాడు.

---

కథానిక

# జాబిల్లి నవ్వింది

"మంజుశ్రీ"

ప్రొద్దుటే బద్ధకంగా వొళ్ళువిరుచుకొని లేచి రాఘవరావు పెరటిలోకి వెళ్ళాడు. నీళ్ళ పొయ్యి రాజేస్తున్న జాబిల్లి రాఘవరావును చూసి నవ్వింది. రాఘవరావు కాశ్చర్యమేసింది. దొడ్లో వేప్పుల్ల విరుచుకొని నూతి చప్టా మీద కూచుని పళ్లుతోముకోవడం మొదలెట్టాడు. జాబిల్లి రాఘవరావు వైపు చూసింది. ఆ చూపులో ఎంతో కథ దాగివుంది. ఆ బరువైన రెప్పలక్రింద ఎన్నో సౌందర్యాలు తపస్సుచేసి కరిగిపోయినయ్. ఆ రెప్పలు రాఘవరావునుచూసి నునుసిగ్గుతో కదలాడినై. ఆ కళ్ళలోని ఎఱ్రజీరలు అతనిచూసి మెరిసినయ్. బుగ్గలుదాటి చెవులవరకు మందార పూల కాంతులు ప్రసరించినయ్. ఎందుకీ వగలు? ఏమిటా సిగ్గు?

అనుకున్నాడు రాఘవరావు. దంతావధాన కార్యక్రమాలు పూర్తి గావించి, బయటగదిలో కొచ్చి కూర్చుని రేడియో తిప్పడం మొదలెట్టాడు. బేటరీ అయిపోయింది గాబోలు ఖర్మ రేడియో సరిగాలేదు జాబిల్లి కాఫీకప్పుతో ప్రత్యక్షమైంది. కాఫీ అందుకుంటూ రాఘవరావు జాబిల్లి మొహంలోకి చూశాడు. జాబిల్లి మొహం బరువుగా కనపడ్డది. రాత్రంతా నిద్రలేనిదిలా కనపడ్డది. "ఏమిటో కథవుంది" అన్నాడు రాఘవరావు. జాబిల్లి నవ్వింది. "ఓ అమ్మాయీ, నీకు నవ్వటం తప్పితే యింకేమీ చేతగాదా? మాట్లాడటం చేతగాదా?" అని అడిగాడు రాఘవరావు. "కొంటె మాటలు మాట్లాడటం నాచేతగాదు." "మంచి మాటలు. ఎంతమంచివో చెప్పలేను. తియ్యటి మాటలు చెప్పనా?" అడిగింది జాబిల్లి. రాఘవరావు ఆశగా చూశాడు. మళ్ళీ జాబిల్లి కనుపాపల్లో సిగ్గు దొంతరలు కదలాడినై. బుగ్గలు ఎరుపెక్కినై. "పోండి నే చెప్పలేను" అనేసింది.

"అయితే కాగితం కలమూ ఇయ్యనా?"

"కార్డుముక్క వుంటే ఇయ్యండి."

"ఎందుకు?"

"పనుంది."

"ఏమిటాపని?"